జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 20 నవంబర్ 2026
పేజీలు : 8

ప్రభుత్వ ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేలా టిజిఇ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

పోలేపల్లిలో టిజిఇ హైట్స్ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్



వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన
పౌష్టికాహారం అందించాలి



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం పెంపొందించుకొని, క్రీడల వైపు మొగ్గు చూపాలి

వైరా మండలంలోని వెనుకబడిన తరగతుల వసతీగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వసతీగృహాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం వైరాలోని తెలంగాణ వెనుకబడిన తరగతుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులను, భోజన ఏర్పాట్లను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే విధానం, వంటశాలలో పాటిస్తున్న పరిశుభ్రత, వంటకు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు, పండ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాలను ఎంతకాలం నిల్వ ఉంచుతున్నారు, వాటి నాణ్యతను - మిగతా2లో

ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

5

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో
కమిటీల ఇష్టారాజ్యం

..అర్హులకు అన్యాయం.. అధికారులపై బెదిరింపుల ఆరోపణలు

గ్రామసభకు దూరంగా కమిటీ సభ్యులు.

ప్రభుత్వం లక్ష్యం నీరుగారుస్తున్న కమిటీ సభ్యులు.

7



నేలకొండపల్లిలో
వీధి కుక్కల స్వైరవిహారం!

పట్టించినా మారని పరిస్థితి.. మళ్లీ గ్రామంలోకి చేరిన కుక్కలు

బాటసారులు, ద్విచక్ర వాహనదారులపై దాడులకు యత్నం.. ప్రజల్లో భయాందోళన

ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు మేల్కొంటారా?

8



పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న మంత్రి పొంగులేటి

కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్

కాకరవాయి గ్రామం లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన





తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి, నవంబర్ 19: మండలంలోని కాకరవాయి గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. రెండో విడతలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కటుకూరి జ్యోత్స్న, మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ, గుండాల మహేష్, నల్లగట్టు సునీత, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గుండాల లింగయ్య, సభ్యులు కొత్తపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి మల్లయ్య, గుండెబోయిన శ్రీశైలం, నల్లగట్టు గురవమ్మ, వార్డు సభ్యులు కొత్తపల్లి ఉష రవి, ధర్మపురి భవాని మల్సూర్, ధర్మపురి నాగరాజు, అన్నం రజిత రమణారెడ్డి, కొత్తపల్లి వసంత రవి, కాంగ్రెస్ యువజన నాయకులు దామెర్ల కృష్ణ, బండారి గంగరాజు, కొత్తపల్లి సురేష్, నల్లగట్టు మల్సూర్, నల్లగట్టు ప్రభాకర్, నల్లగట్టు నగేష్ తదితరులు పాల్గొన్నారు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అనే విషయాలను సంబంధిత సిబ్బందిని నుంచి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా.. ప్రతిరోజూ నిర్ణీత సమయానికి భోజనం పెడుతున్నారా అనే వివరాలను ఆరా తీసారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం,మధ్యాహ్న భోజనంతో పాటు సాయంత్రం అందిస్తున్న స్నాక్స్, నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ సమతుల్యమైన, పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.వంటశాల పరిసరాలు, ఆహార పదార్థాల నిల్వ గదులను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, వంటకు తాజా కాయకురాలు, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలను అపరిశు భ్రమైన వాతావరణంలో నిల్వ చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సమయంలోనూ, భోజనం వడ్డించే సమయంలోనూ పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా, ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అదేవిధంగా విద్యార్థులకు నిరంతరం శు భ్రమైన,సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అందించే ఆహారం,



తాగునీరు,వసతి సౌకర్యాల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని,పట్టుదలతో ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించేలా రాణించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, వైరా తహసీల్దారు సురేష్, సంబంధిత అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులలో ఆత్మస్థైర్యం ను నింపేందుకే పోటీలు.



నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రజా జ్యోతి: దివ్యాంగులలో ఆత్మస్థైర్యం ను నింపేందుకు వారికి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీయం కట్టా సురేందర్బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు వారి సామర్థ్యంను బట్టి వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులు ప్రధానో త్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి సామర్థ్యం ను బట్టి విద్య తో పాటు, ఆరోగ్య సేవలను అందిస్తున్నారని – పేర్కొన్నారు. దివ్యాంగు లమనే భావన కలగకుండా వారిని ప్రోత్సాహించేందుకు ఆటా. పాటలు కూడ నేర్పుతున్నారని తెలిపారు. భవిత కేంద్రాలలో సొంత ఇంట్లో ఉన్నామనే భావన కలిగేలా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య, సీసీలు, ఓబీ, వీవో, పిల్లల తల్లిదండ్రులు, భవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ మంజూరు పత్రాలు అందజేత

అందజేసిన సర్పంచ్ భూక్య బద్రునాయక్, ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ



బోనకల్, నవంబర్ 19(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావినూతల గ్రామ పంచాయితీ కార్యాలయం నందు గురువారం గీత కార్మికులు ,వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల నూతన పెన్షన్ దారులకు మంజూరైన అర్హత పత్రాలను సర్పంచ్ భూక్యా బద్రు నాయక్, ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంకా గ్రామంలో పెన్షన్ రానివారు కలత చెందొద్దని, వారికి కూడా న్యాయం జరిగేలా పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దామాల వినోద్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గుగులోత్ పంతు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎరగాని నాగరాజు, పటాన్ అఫ్జల్, ధరావత్ కృష్ణ ,గార్లపాటి కిషోర్ ,గమ్మిడి శ్రీదేవి ,తాళ్లూరి కర్ణమ్మ, అజ్మీర పార్వతి ,పంచాయతీ సిబ్బంది మరీదు పుల్లయ్య సిపిఎం పార్టీ 1,2వ శాఖా కార్యదర్శి మంద వీరభద్రం , డాక్టర్ కొంగర గోపి సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ పద్మ సత్తిరెడ్డి ముందడుగు!

పారిశుధ్యానికి పెద్దపీట.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత.. రోజుకో పనితో గ్రామ రూపురేఖలు మార్చే దిశగా కార్యాచరణ







తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, నవంబర్ 19: గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా హస్నాబాద్ గ్రామ సర్పంచ్ కొవ్వూరీ పద్మ సత్తిరెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో అభివృద్ధి, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తిస్తూ ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా కార్యాచరణ కొనసాగిస్తున్నారు. రోజుకో పనిని లక్ష్యంగా పెట్టుకొని గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు.

ముఖ్యంగా గ్రామ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వీధుల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా సైడ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేపట్టారు. కాలువల్లో పూడిక, వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు.అంతేకాకుండా ప్రజలకు తాగునీరు అందించే వాటర్ ట్యాంకును శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్‌తో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా నీటి ట్యాంకుల నిర్వహణపై దృష్టి సారించారు. పారిశుధ్యం, తాగునీరు వంటి ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన మౌలిక అవసరాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామ అభివృద్ధి అనేది ఒక్కరోజులో పూర్తయ్యే పని కాదని, నిరంతరం ప్రజల అవసరాలను గుర్తిస్తూ ముందుకు సాగాల్సిన బాధ్యత అని భావిస్తూ సర్పంచ్ పద్మ సత్తిరెడ్డి అడుగులు వేస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రమైన వాతావరణం, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రోజువారీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. సర్పంచ్ పని తీరుపైన గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు,

మాటూరు ఉన్నత పాఠశాలలో పిల్లలపై లైంగిక నేరాల రక్షణ చట్టంపై అవగాహనా సదస్సు

ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి చెరుపల్లి శ్రీహరి
సీడీపీఓ జి కృష్ణశ్రీ సూపర్వైసర్ అన్నపూర్ణ



మధిర ప్రజా జ్యోతి మండల పరిధిలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పిల్లలపై లైంగిక నేరాల రక్షణ చట్టం (పోక్సో యాక్ట్) పై అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చెరుపల్లి శ్రీహరి హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు మంచి స్పర్శ, చెడు స్పర్శల గురించి తెలుసుకోవాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు చెప్పాలని సూచించారు. పిల్లల భద్రతే అందరి బాధ్యత అని, చట్టం పిల్లలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఈ సదస్సులో సీడీపీఓ జి. కృష్ణశ్రీ సూపర్వైజర్ అన్నపూర్ణ పాల్గొని, పిల్లల హక్కులు, రక్షణ చర్యలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మహిళా హెల్ప్ లైన్ 181 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, కొలగానిప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్మకమైన సర్వే సేవలు అందించాలి.

తహశీల్దార్ పి.రాంప్రసాద్



నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రజా జ్యోతి: ప్రజలకు నమ్మకమైన సర్వే సేవలను అందించాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. లైసెన్స్ సర్వేయర్ సి. హెచ్.వీరబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వేయర్ కార్యాలయం ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... భూ సర్వే కు సంబంధించిన సేవలు ఇక పై మండల ప్రజలు స్థానికంగానే సులభంగా అందుతాయన్నారు. భూముల కొలతలు, హద్దులు, ప్లాట్ల విభజన వంటి సమస్యల కు పరిష్కారం చూపే కేంద్రంగా కార్యాలయం నిలవాలని, సూచించారు. ప్రజలకు నమ్మకమైన, పారదర్శకమైన సర్వే సేవలు అందించేందుకు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల సర్పంచ్లు కట్టెకోల నాగార్జున, గుండపనేని లక్ష్మణావు, ఐకేపీ సీసీ పెద్దపాక వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్లు చిలకబత్తిని వీరబాబు, మామిడి వెంకన్న, మైశా శంకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, చింతలపాటి భాస్కర్, కుర్రి నాగరాజు, సయ్యద్ ఖాసిం, మార్తి వీరన్న, నరసింహాచారీ, శేషగిరి, కట్టెకోల చిన్ని కృష్ణ, గునగంటి రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైలుగా గా ఉద్యోగున్నతి పొందిన ఇద్దరు మహిళ పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి వివిధ పోలీస్ స్టేషన్ లలో ఏఎస్సైలుగా నిరంతరంగా సేవలందించిన ఎస్ డి . సలీమాబేగం, టి. నాగరాజా కుమారి ఎస్సై లుగా ఉద్యోగున్నతి లభించింది. ఈ ఇద్దరు మహిళ పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి,అభినందనలు తెలియజేశారు.

బోనకల్‌లో 97 మందికి నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ





అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామపంచాయతీ లక్ష్యం

పంపిణీ చేసిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోత్ కొండ

బోనకల్, నవంబర్ 19(ప్రజా జ్యోతి): బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన 97 మందికి నూతన పెన్షన్ మంజూరు పత్రాలను గురువారం బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దీంతో పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఊరట లభించింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 97 మందికి వివిధ కేటగిరీల్లో పెన్షన్లు మంజూరయ్యాయి. ఇందులో వితంతు పెన్షన్లు 34, వికలాంగుల పెన్షన్లు 33, గీత కార్మికుల పెన్షన్లు 16, ఒంటరి మహిళల పెన్షన్లు 14 ఉన్నాయి. మొత్తం 97 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... గ్రామంలో ఇంకా పెన్షన్లకు అర్హత కలిగి ఉండి, ఇప్పటివరకు పెన్షన్లు అందని వారు చాలామంది ఉన్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని, గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని వారు తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, ఉప సర్పంచ్ బానోత్ కొండ గ్రామ పెద్దలు గుండపునేని సుధాకర్ రావు, గంగుల శ్రీనివాసరావు, తేళ్లూరి రమేష్ , గుగులోతు నాగేశ్వరావు . తెల్లాకుల శ్రీనివాసరావు, బిల్లా విశ్వనాథం, గుగులోతు శ్రీను, పాలకవర్గ సభ్యులు

మరిది శేషు , అంతోటి శీను , షేక్ మీరా సాహెబ్,

తాళ్లూరి జ్యోతి , ఫేక్ నౌ సీన్ ,జరుపుల లావణ్య, గ్రామ పెద్దలు ఒరుగు నరసింహారావు, జరపలా శివకృష్ణ, షేక్ బాజీ, మంద నాగరాజు, బానోతు మురళి, తెలకులపల్లి సాంబయ్య , రావట్ల రామాచారి, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి.

సర్పంచ్ కాకర్లమూడి అనిల్.



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి రాజకీయాలకు అతీతంగా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని సర్పంచి కాకర్లమూడి అని పేర్కొన్నారు. గురువారం పెగళ్ళపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచి కాకర్లమూడి అనిల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వితంతువు ఒంటరి మహిళ పింఛన్ పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ఎంపీడీఓ శారదా దేవి మరియు ఎంపీవో కృష్ణ అర్హులైన లబ్ధిదారులకు 17 మందికి పింఛన్లు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు . ఏ పార్టీ అనే తేడా లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పెగళ్ళపాడు గ్రామ సర్పంచ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడంతో, పింఛన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చావా తులసి ఉప సర్పంచ్ గూడూరు నాగలక్ష్మి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సగ్గుర్తి వెంకటనారాయణ (క్రిష్)వార్డ్ వార్డు మెంబర్స్ షేక్ జాన్ పిర్ చావల ముత్యాలరావు మాజీ సర్పంచ్ బాధినేని శ్రీనివాసరావు లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి , గూడూరు తిరుపతి రెడ్డి గూడూరు నరసింహ రెడ్డి బొక్క లావణ్య స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు , రేషన్ డీలర్ గురజాల రామారావు సగ్గుర్తి వెంకటరాములు , సగ్గుర్తి ప్రభాకర్ బొక్క సజ్జన్ రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మహిళలు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ఆసరా పెన్షన్ల పంపిణీ



మధిర ప్రజా జ్యోతి

దశాబ్దాలుగా ఎదురు చూపులకు శుభం పలికిన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీని నెరవేర్చిన వైనం. అర్హుల కళ్ళల్లో ఆనందం– పల్లెల్లో పండగ వాతావరణం తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన ఒంటరి మహిళలకు వితంతువులు వికలాంగులకు ఆసరా పెన్షన్ గురువారం అధికారిక మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ షేక్ కన్నా సాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ సూర్యదేవర వెంకటేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ మెంబర్లతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల్లో ఎంతోమంది వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు ఆసరా పెన్షన్ కోసం ఎదురుచూసినా దక్కని ఫలితం ప్రజా ప్రభుత్వం అమల్లోకి వచ్చిన కొన్ని నెలల్లోనే అర్హులకు ఆసరా పెన్షన్ ఇవ్వడం వారి కుటుంబాలకు మెరుగైన ఆర్థిక వెసులుబాటు కలగు తుందని తద్వారా ఒకరి మీద ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి లేకుండా ఉంటుందని అన్నారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా భట్టి విక్రమార్క ఇచ్చిన హామీని నెరవేర్చి పాదయాత్రలో ప్రభుత్వ అమల్లోకి వస్తే నెరవేరుస్తామన్న హామీలన్నిటిని నెరవేర్చుకుంటూ ప్రజా రంజక పరిపాలన అందిస్తూ రామరాజ్యంగా ప్రజల యొక్క మన్ననా లను పొందుతున్నదని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ నల్లమల రామ్మోహన్రావు బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య కాశీబోయిన అరుణా శేషు కుమార్ మేడేపల్లి భవాని శివకుమార్ షేక్ బికార్ అద్దంకి జయరావు పారుపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు.గంజాయి వినియోగించే వ్యక్తులు,విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా,విక్రయాలు, వినియోగ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు.రాత్రి వేళల్లో పోలీస్ గస్తీని మరింత ముమ్మరం చేయాలని,అనుమానాస్పద వ్యక్తులు, నిర్మానుష్య ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు.రాత్రి వేళల్లో వ్యాపార సముదాయాలు,దుకాణాలు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాత్రి వేళల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు.క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా సెక్టర్ ఆఫీసర్ల విధులు, బాధ్యతలపై ప్రత్యేకంగా దిశానిర్దేశం చేస్తూ, తమ పరిధిలోని ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని, సమస్యాత్మక అంశాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని చెప్పారు.పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న శాఖాపరమైన సమస్యలను గుర్తించి, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

పేదవాడికి పెన్షన్ ఆర్థిక భరోసా

నారాయణపురం గ్రామ సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు

పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన సర్పంచ్ కొంగల



బోనకల్, నవంబర్ 19(ప్రజా జ్యోతి): ప్రభుత్వం అందించే పెన్షన్ పేదవాడికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని నారాయణపురం గ్రామ సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలో నారాయణపురంలో ఘనంగా 'చేయూత' పెన్షన్ కార్డుల పంపిణీ లబ్ధిదారులకు నారాయణపురం గ్రామ సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన 'చేయూత పింఛన్ మంజూరు పత్రాలు/ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేసిందని తెలిపారు. ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నేడు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరివేద కనకారావు, పంచాయతీ సెక్రటరీ రమేష్, గ్రామ నాయకులు ,పెద్దలు కోట శ్రీనివాసరావు, కోట యువరాజు, కుంటుముల మల్లేశ్వరి ,పంచాయతీ కార్యదర్శి రమేష్ పింఛన్ నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధానాన్ని వివరించారు. కొత్త పెన్షన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గట్ల గౌరవరం గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావుకిపితృవియోగం



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని గ ట్లగౌరవరం గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు తండ్రి నరసయ్య గురువారం మృతి చెందారు. నరసయ్య మృతి వార్త తెలియగానే ఆ గ్రామ సర్పంచ్ బండ్ల రాణి ఆత్మప్రసాద్ పంచాయతీ సిబ్బందితో కలిసి నరసయ్య స్వగ్రామమైన కోమట్ల గూడెం వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నాగేశ్వరరావుకు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బండ్ల రాణి మాట్లాడుతూ తమ గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు తండ్రి నరసయ్య మృతి చెందడం బాధాకరమని ఆయన గతంలో కోమట్ల గూడెం గ్రామ సర్పంచిగా పనిచేశారని అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం గట్ల గౌరవరం గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొని నాగేశ్వరరావు తండ్రి నరసయ్యకు నివాళులర్పించారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఎర్రుపాలెం మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలనిపిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి స్థానిక సర్పంచ్ నండ్రు అశ్విని మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి సర్పంచులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తలపురెడ్డి నాగిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ ఇస్మాయిల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు

ఏఐకెఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు.

తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్

పాలేరు ఆర్.సీ నవంబర్19 ప్రజా జ్యోతినల్లగొండ పట్టణంలో జరిగిన ఏఐకేఎస్ జాతీయ 36వ మహాసభలు ఈనెల 15 నుంచి 18 వరకు జరిగిన మహాసభలను జయప్రదం చేసినందుకు, అలాగే (ఆదివారం) ఈనెల 15 జరిగిన భారీ బహిరంగ సభకు వేలాదిగా రైతులు, వ్యవసాయ కార్మికులు నాయకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐకేఎస్ జాతీయ మహాసభ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలు తరలివచ్చి సంఘీభావం తెలిపిన రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళా సంఘం నాయకులు, ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతాంగ సమస్యలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న పోరాటాలకు నలగొండ బహిరంగ సభ గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలు, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం కల్పించడంలో నిర్లక్ష్యం, రైతులపై పెరుగుతున్న అప్పుల భారం, ఎరువుల కొరత, వ్యవసాయ కార్మికుల కార్మికుల జీవనోపాధి సమస్యలపై ప్రజా ఉద్యమాల ఆవశ్యతను, ఈ సభ చాటు చెప్పిందన్నారు. కూసుమంచి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి రైతులు, వ్యవసాయ, రైతు కూలీలు, మహిళలు, యువత, స్వచ్ఛందంగా సభ రావడం అభినందనీయమని అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారాలు నిర్వహించి, ప్రతి గ్రామంలో గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాట్లు, సభల విజయవంతానికి గ్రామాల్లో విస్తృత పర్యటన చేసిన , రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు అభినందనీయమని తెలిపారు. ప్రజలను సభకు తరలించడంలో, ప్రయాణ ఏర్పాటు చేయడంలో సభకు హాజరయ్యేలా ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించారని తెలిపారు. రైతాంగ హక్కుల కోసం



దశాబ్దాలుగా సాగుతున్న పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమం అండగా నిలుస్తోందని, భూమి, భుక్తి, విముక్తి, నినాదాలతో సాగిన చరితాత్మక వీర తెలంగాణ పోరాటాల స్ఫూర్తితో రైతులు వ్యవసాయ కార్మికులు హక్కుల సాధన కోసం ఎర్రజెండా నాయకత్వంలో ఉద్యమాలు మరింత ఉధృతతో కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నల్లగొండ బహిరంగ సభ విజయవంతం కావడం, రైతాంగ ఐక్యతకు, కార్మిక వర్గానికి సంఘీభావానికి, ప్రజలు ఉద్యమాలు బలపడటానికి ఈ సభ నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ సభలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యానికి, ఆర్థిక సాయం అందించిన ప్రజలకు, గ్రామాలలో ఆర్థిక తోడుబాటు అందించిన గ్రామ పెద్దలకు, రైతు నాయకులకు, వ్యవసాయ కార్మికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరోసారి కృతజ్ఞతలు చేశారు. భవిష్యత్తులోనూ ఇదే ఐక్యత చైతన్యం పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు యడవల్లి రమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్, నాయకులు శీలం గురుమూర్తి, కర్ణ బాబు, గిరిజన సంఘం మండల కార్యదర్శి మూడు గన్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రత...సమాజ బాధ్యత

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు

కల్లూరు, నవంబర్ 19 : ప్రజా జ్యోతి విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించడంతోపాటు బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మాదకద్రవ్యాల వినియోగం సామాజిక మాధ్యమాల ప్రభావం వంటి అంశాలపై చైతన్యం కల్పించేందుకు కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల హక్కుల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ఐసీడీఎస్) కల్లూరు ప్రాజెక్టు బాలల అభివృద్ధి పథక అధికారి నిర్మల జ్యోతి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి ప్రాధాన్యతను వివరించారు. ప్రతి బాలుడు విద్య ఆరోగ్యం రక్షణ సమాన అవకాశాలు పొందాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం న్యాయ పరిశీలన అధికారి మాట్లాడుతూ బాలలపై జరిగే అఘాయిత్యాలు వేధింపులు ఇతర నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని బాలల రక్షణకు ఉన్న చట్టాలు న్యాయపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ నిరోషా మాట్లాడుతూ బాల్యవివాహాలు



బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే అనర్థాలను వివరించారు చిన్న వయసులోనే వివాహాలు చేయడం పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని వాటి దుష్ప్రభావాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక మాధ్యమాల ద్వారా ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఉపాధ్యాయుల పెద్దలు సహాయం తీసుకోవాలిని విద్యార్థులకు తెలియజేశారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిల్లలకు సురక్షితమైన వాతావరణ కల్పించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పర్యవేక్షకులు ఉషారాణి, సుజాత, అంగన్వాడీ ఉపాధ్యాయులు వాణి, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ ఉద్యాన అధికారిగా జి.నగేష్‌కు అదనపు బాధ్యతలు



ఖమ్మం అర్బన్: (ప్రజా జ్యోతి) నవంబర్: 19: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసీ) ఉద్యాన అధికారిగా ఖమ్మం, కల్లూరు డివిజన్ల ఉద్యాన అధికారి జి.నగేష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి.మధుసూదన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నగేష్ కేఎంసీ ఉద్యాన అధికారిగా బాధ్యతలు స్వీకరించి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, నగేష్ ఇప్పటివరకు పర్యవేక్షిస్తున్న కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల బాధ్యతలను సత్తుపల్లి ఉద్యాన అధికారి జి.శ్రావణికి అప్పగించారు. గతంలో కేఎంసీ ఉద్యాన అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించిన అటవీ శాఖ అధికారి రాధిక ఉద్యోగోన్నతిపై కొత్తగూడెంకు బదిలీ కావడంతో, ఆమె స్థానంలో నగేష్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కమిటీల ఇష్టారాజ్యం



కల్లూరు, నవంబర్ 19 : ప్రజా జ్యోతి : కల్లూరు మండలం గోకవరం గ్రామపంచాయతీలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామసభ నిర్వహించి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి మరియు ఇందిరమ్మ కమిటీ సమన్వయంతో అర్హులను గుర్తించాల్సి ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గ్రామసభకు హాజరుకాకుండా తమ నిర్ణయాలే అంతిమమన్నట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుగులోతు శ్రీనివాసరావు అధ్యక్షతన ఉపసర్పంచ్ మారుతి రాము, వార్డు సభ్యులు, గ్రామస్తులు, లబ్ధిదారులు, గ్రామ కార్యదర్శి సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. అయితే కమిటీ సభ్యులు సమావేశానికి హాజరుకాకపోవడంతో ఎంపిక ప్రక్రియపై స్పష్టత కొరవడినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామసభ ద్వారా ప్రజల సమక్షంలో అర్హులను గుర్తించాల్సి ఉండగా, కమిటీ సభ్యులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అర్హుల ఎంపికలో అధికారుల పాత్రను పక్కనపెట్టి, తమకు నచ్చిన వారికే ఇళ్లు కేటాయించే ధోరణి కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధి నిర్వహణలో భాగంగా పారదర్శకంగా ఎంపిక చేపట్టేందుకు ప్రయత్నిస్తున్న గ్రామ కార్యదర్శిపై సైతం ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జరగాల్సిన ఎంపిక ప్రక్రియలో కమిటీల ఆధిపత్యం పెరగడం వల్ల అసలైన లబ్ధిదారులు నష్టపోతున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ళకు అర్హులు ఎవరో ఆయనకు తెలియదా.?

మండలంలో అధికార పార్టీకి చెందిన ఓ గ్రామ సర్పంచ్ పనితీరుపై మండిపడుతున్న ఆ గ్రామస్తులు

పేరుకే సర్పంచ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ఆ వర్గానికేనంట.?

ఇందిరమ్మ ఇళ్లు పక్కా ఇల్లు ఉన్న వారికా.? పూరి గుడిసె, రేకుల షెడ్డు ఉన్న వారికా.?

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో రాజకీయ జోక్యం ఎందుకు.?

అధికారులు సర్వే నిష్పక్షపాతంగా చేశారా.? నాయకులు చెప్పినట్టు విన్నారా.?

మండలంలో ఓ గ్రామ పంచాయతీ సర్పంచ్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నీరు పేదలు

మా గ్రామంలో ఇల్లు లేని పేదలు ఆయనకు కనిపించడం లేదా.? ప్రజలు గెలిపించింది ఆ వర్గం కోసమేనా.?

పక్కా ఇల్లు ఉన్నవారికి ఇస్తే పేదల పరిస్థితి ఏమిటి.. నాయకుల కనుసన్నల్లోనే అధికారులు సర్వే నిర్వహించారంటూ ఆరోపణలు

నాయకులు చెప్పిన పేర్లకు అధికారులు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారంటూ విమర్శలు

సర్వే నిర్వహించిన అధికారులపై మండిపడుతున్న పేదలు



బోనకల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన నిరుపేదలకే మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ మండలంలో అవేమీ జరగటం లేదు. జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కొన్నిచోట్ల అవకతవకలు అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంత ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారని మండలంలో అధికార పార్టీకి చెందిన ఓ గ్రామ సర్పంచ్ పై ఆ గ్రామస్తులు మండిపడుతున్నారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అన్యాయం జరిగిందని మండల ప్రజలు పలుచోట్ల ఆందోళనలు చేపడుతున్నారు. ఈ తరుణంలో కొన్నిచోట్ల సర్వేకు వెళ్లిన అధికారులను నిలదీసిన ఘటనలు కూడా ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నిజమైన లబ్ధిదారులు ఆందోళనకు గురి అవుతున్నారు. అక్రమాలు జరిగిన చోట ఇళ్లను రద్దుచేసి నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. కానీ మండలంలో ఓ గ్రామపంచాయతీలో పక్కా ఇల్లు ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారని అధికార పార్టీకి చెందిన ఓ గ్రామ సర్పంచ్ పై ఆ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఆ సర్పంచ్ చేస్తున్న రాజకీయ జోక్యం తో నిజమైన అర్హులు నష్టపోతున్నారని ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. నాయకుల మాటలు విని పక్కా ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదలకు అధికారులు అన్యాయం చేశారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మండలంలో అధికారులు చేసిన సర్వేలో పూరి గుడిసెలు, రేకుల షెడ్లు ఉన్నవారికి అసలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదనేది స్పష్టంగా కనిపిస్తుంది. సర్వేలో అధికారులు నిర్లక్ష్య వహించి ఇందిరమ్మ ఇళ్లు పేదలకు కేటాయించకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిన పక్కా ఇల్లు ఉన్నవారికి కేటాయించి అర్హులైన పేదలను కన్నీరు పెట్టించిన ఘటన కూడా కనిపిస్తున్నాయి. అధికారులు పేదవారిని గుర్తించకుండా పక్క ఇల్లు ఉన్న వారిని గుర్తించిన వైనం మండలంలో పలుచోట్ల కనిపిస్తుంది. అయితే మండలంలో ఓ గ్రామ పంచాయతీలో అధికారులు చేసిన సర్వేలో పక్కా ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో పేర్లు రావడంతో వారి పేర్లను తిరస్కరించారు. అయితే ఆ పేర్లను తిరస్కరించడంతో ఆ గ్రామ సర్పంచ్ మరలా వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.? ముఖ్యంగా ఏమిటంటే అధికారులు చేసే ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పేదలకు ఎటువంటి ఫలితం దక్కటం లేదని ఆందోళన చెందుతున్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, వారి మాటలనే అధికారులు పరిగణలోకి తీసుకుంటున్నారని మండలంలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. అధికారులు సర్వే చేస్తున్నది ఇల్లు లేని పేదలను గుర్తించడానికా.? లేక అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే ప్రాధాన్యత ఇస్తే అసలైన ఇల్లు లేని నిరుపేదలు ఏమైపోవాలి అంటూ మండల ప్రజలు అధికారులపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇకనైనా అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నిరుపేదలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

నేలకొండపల్లిలో వీధి కుక్కల స్వైరవిహారం!

నేలకొండపల్లి నవంబర్, 19 ప్రజా జ్యోతి: నేలకొండపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామంలోని పలు వీధులు, ప్రధాన రహదారులపై వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తూ అటుగా వెళ్లే బాటసారులు, ద్విచక్ర వాహనదారుల వెంటపడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతంలో గ్రామపంచాయతీ అధికారులు వీధి కుక్కలను పట్టించినప్పటికీ, వాటిలో కొన్ని తిరిగి గ్రామంలోకి చేరి యథావిధిగా స్వైరవిహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రోడ్లపై వాహనాల రద్దీ, మరోవైపు గుంపులుగా సంచరిస్తున్న కుక్కలతో ప్రజలు రాకపోకలు సాగించాలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా ఉదయం పూట పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కుక్కలు వెంబడిస్తుండటంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించిన కుక్కలు మళ్లీ గ్రామంలోకి ఎలా వచ్చాయి?

గతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టించే కార్యక్రమం చేపట్టినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. పట్టించిన కుక్కల్లో కొన్ని తిరిగి గ్రామంలోకి చేరి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. కుక్కలను పట్టించిన తర్వాత వాటికి ఎలాంటి చర్యలు చేపట్టారు? వాటికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించారా? రేబిస్ నిరోధక టీకాలు వేయించారా? లేక కేవలం పట్టించి వేరే ప్రాంతంలో వదిలేసి చేతులు దులుపుకున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ప్రజల ప్రాణ భద్రత పట్టదా?

వీధుల్లో చిన్నపిల్లలు ఆడుకోవాలన్నా, వృద్ధులు నడుచుకుంటూ వెళ్లాలన్నా కుక్కల భయం వెంటాడుతోంది. రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లేవారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. ఎప్పుడు ఏ కుక్క వెంటపడుతుందో, ఎప్పుడు దాడి చేస్తుందోనన్న భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు ఇంతటి సమస్య ఎదురవుతున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అర్థం కావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అధికారులకు ప్రజల సూటి ప్రశ్నలు!

గతంలో పట్టించిన కుక్కలు తిరిగి గ్రామంలోకి ఎలా వచ్చాయి? వాటిపై తీసుకున్న చర్యల వివరాలు ఏమిటి? గ్రామంలోని వీధి కుక్కల సంఖ్యను అధికారులు అంచనా వేశారా? వాటికి రేబిస్ నిరోధక టీకాలు వేయించారా? కుక్కల సంతాన నియంత్రణకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేపట్టారా? ప్రజలు రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడితే గ్రామపంచాయతీ పాలకవర్గం ఏం చేస్తున్నట్లు? ప్రజల భద్రతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులకు లేదా? ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా స్పందించాలి.. శాశ్వత పరిష్కారం చూపాలి!

వీధి కుక్కల సమస్యను తాత్కాలిక చర్యలతో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలోని కుక్కలను గుర్తించి, వాటికి జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, రేబిస్ నిరోధక టీకాలు వేయించడంతో పాటు అవసరమైన పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దూకుడుగా ప్రవర్తించే కుక్కల విషయంలో నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి, సంబంధిత పశువైద్య మరియు జంతు సంక్షేమ అధికారులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలి. ప్రజలకు రక్షణ కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యత కాదా? ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత కాదా? నేలకొండపల్లి ప్రజల భయాందోళనలకు తెరదించి వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

పేదల సొంతింటి కలకు మరో అడుగు

బచ్చోడులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబర్ 19: నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మండలంలోని బచ్చోడు గ్రామంలో రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్, హరిత అరవింద్ రెడ్డి ,లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ నందిపాటి మల్లికార్జున మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గతంలో సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి జరుగుతోందన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం

వేంసూరు నవంబర్ 19 ప్రజాజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ నేరుగా అందాలనే ఉద్దేశంతోనే అధికారులు నేరుగా లబ్ధిదారులకు సమాచారం అందిస్తున్నారని వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జరుగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తిగా గ్రామసభలు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతోందని వారు స్పష్టం చేస్తున్నారు. పరిపాలనాపరమైన వివరణ: పెన్షన్ల పంపిణీ సమాచారం లబ్ధిదారులకు ఆలస్యంగా అందడంపై పంచాయతీ కార్యదర్శులు సెలవులో ఉండటం వంటి సాంకేతిక, పరిపాలనాపరమైన కారణాలు ఉన్నాయని ఎంపీడీవో వివరణ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రతిపక్షాలపై విమర్శలు: గత పదేళ్ల పాలనలో పెండింగ్ సమస్యలను పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మరియు బీఆర్ఎస్ నాయకులు, ప్రస్తుత సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకునేందుకు, రాజకీయ ఉనికి కోసమే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్క అర్హుడైన పౌరుడికి ఎలాంటి ఆలస్యం లేకుండా నేరుగా చేరాలనే సత్సంకల్పంతో, బాధ్యత గల ప్రభుత్వ యంత్రాంగం ద్వారా అధికారులు నేరుగా లబ్ధిదారులకు అధికారిక సమాచారాన్ని చేరవేస్తున్నారని వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగా స్పష్టం చేస్తున్నారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, మధ్యవర్తుల అనవసర ప్రమేయం



పూర్తిగా తొలగించి, అత్యంత పారదర్శకమైన విధానంలో సామాజిక పింఛన్ల పంపిణీతో పాటు ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని, అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది ఎంపిక ప్రక్రియ ప్రతి సామాజిక వర్గం నుండి ఒకరిని తీసుకోని ఇందిరమ్మ కమిటీ ఏర్పటు చేసి ఆ ఇదిరమ్మ కమిటీ ద్వారా లబ్ధి దారులను ఎంపిక చేయడం జరుగుతోందని వారు మరింత స్పష్టంగా తెలియజేసారు . పరిపాలనాపరమైన వివరణ: ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించి పెన్షన్ల పంపిణీకి సంబంధించిన ముఖ్యమైన సమాచారం లబ్ధిదారులకు కొంత ఆలస్యంగా చేరడానికి, ఆ సమయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు విధులకు దూరంగా సెలవులో ఉండటం వంటి అనివార్యమైన సాంకేతిక మరియు పరిపాలనాపరమైన కారణాలు మాత్రమే ఉన్నాయని మండల అభివృద్ధి అధికారి స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు మీడియా ద్వారా ప్రజలకు వెల్లడించాయి. ప్రతిపక్షాలపై విమర్శలు: గత పదేళ్ల తమ సుదీర్ఘ పాలనా కాలంలో ప్రజలు ఎదుర్కొన్న మసకబారిన పెండింగ్ సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సముచిత సంక్షేమ కార్యక్రమాలను ఏ విధంగానైనా అడ్డుకోవాలనే దురుద్దేశంతోను, కేవలం రాజకీయంగా తమ ఉనికిని కాపాడుకోవడానికే పూర్తిగా నిరాధారమైన, తప్పుదారి పట్టించే ఆరోపణలు చేస్తూ ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి యర్ర సత్యం సర్పంచ్ లు ఎమ్ డీ ఫకృద్దీన్ కనమాల ఆంధ్రయ్య చిలక వసంతం కానమాత రెడ్డి వెంకటరెడ్డి వెంకటరామిరెడ్డి ఉప సర్పంచ్ గన్నేని సురేష్ కార్తీక్ ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ వంట్ల చంటి ఏ ఎమ్ సి మాజీ డైరెక్టర్ ఎమ్ డి అక్బర్ మాజీ సర్పంచులు మేడ వెంకటేశ్వరావు గరికపాటి శ్రీనివాసరావు జెట్టి వెంకటరమణ పుచ్చకాయల సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ నాగులు వేంసూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెల్లి నరసింహాస్వామి లిఫ్ట్ చైర్మన్ ఇబ్రహీం వివిధ సంఘలా నాయకులు పాల్గొన్నారు

కేటీఆర్‌తో కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ భేటీ

సత్తుపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చ

బీఆర్ఎస్ బలోపేతానికి సంద్ర కృషి చేస్తున్నారన్న అజయ్ కుమార్



కల్లూరు, నవంబర్ 19 : ప్రజా జ్యోతి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించినట్లు అజయ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా కట్టా అజయ్ కుమార్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సరైన పరిష్కారం లభించడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని, పార్టీ శ్రేణుల సమష్టి కృషితో మళ్లీ పూర్వవైభవం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఆయన నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మదిలో నిలిచిపోయాయని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గతంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని అజయ్ కుమార్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో జరిగిన భేటీ సానుకూలంగా సాగిందని, ఆయన తనను ఆప్యాయంగా పలకరించి భుజం తట్టి ప్రోత్సహించారని అజయ్ కుమార్ తెలిపారు. పార్టీ పటిష్టత కోసం మరింత చురుగ్గా పనిచేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ భేటీలో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పుసులూరి శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా ఉషా శారద బాధ్యతల స్వీకరణ

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి



తహసీల్దార్‌గా ఉషా శారద నూతన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉషా శారద మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందించే సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని, భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె వెల్లడించారు. విధి నిర్వహణలో సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉషా శారదకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు





ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి భారతదేశ తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 109వ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో గురువారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.?జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, అభిమానులకు పులిహోరతో అల్పాహారం అందించారు.

పేదల హృదయాల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ: నూతి సత్యనారాయణ గౌడ్

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ కృషి చేశారు. తన రాజకీయ చతురతతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపారు. కుటుంబపరంగా, రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో పనిచేశారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా పేదలకు ఆర్థిక చేయూతనిచ్చారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి పాటుపడిన ధీరవనితగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. అని కొనియాడారు.?ఇందిరమ్మ రాజ్యం అంటేనే బడుగు, బలహీన వర్గాల సంక్షేమ రాజ్యమని, అందుకే తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలకు ఇందిరమ్మ పేరు పెడుతోందని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని గురువారం అధికారికంగా ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,ఏఐసీసీ సేవాదళ్ కో-ఆర్డినేటర్ చోటా బాబా పాల్గొన్నారు. జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, ఆసిఫ్ అలీ, గ్రంధి ప్రవీణ్,జిల్లా, నగర, కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

అంబేద్కర్ నగర్‌లో అక్రమ వడ్డీ ఆరోపణలు.. విచారణకు స్థానికుల డిమాండ్

అప్పుల పేరుతో వేధింపులు, ఆస్తుల స్వాధీనంపై ఫిర్యాదులు.. మహిళల భద్రతకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

కల్లూరు, నవంబర్ 19 ప్రజా జ్యోతి కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ఓ రాజకీయ నాయకుడి వ్యవహారశైలిపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, తిరిగి చెల్లింపు విషయంలో ఒత్తిళ్లు తెస్తున్నారని, అప్పులు తీర్చలేని వారి ఆస్తులపై హక్కులు కోరుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వితంతువులు, నిరుపేద కుటుంబాలు అప్పుల వ్యవహారంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. అప్పుల చెల్లింపుల విషయంలో బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో పాటు మహిళల పట్ల అనుచిత ప్రవర్తనకు సంబంధించిన ఫిర్యాదులు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాలకు సంబంధించి కొందరు బాధితులు ఆర్థిక లావాదేవీలు, బెదిరింపులపై సంబంధిత అధికారులను ఆశ్రయించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.అంబేద్కర్ నగర్‌లోని బాధిత కుటుంబాల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైన ఆధారాలు, వాంగ్మూలాలు సేకరించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. అప్పుల పేరుతో వేధింపులకు పాల్పడినా, మహిళల గౌరవానికి భంగం కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ విచారణ చేపట్టాలని, రాజకీయ పలుకుబడితో సంబంధం లేకుండా నిజానిజాలు వెలికితీసి పేదలకు న్యాయం చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేలా టిజిఇ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ...





ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి: ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లిలో నిర్మిస్తున్న టిజిఇ హైట్స్ రెసిడెన్షియల్ గేటెడ్ టౌన్‌షిప్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గృహ సముదాయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా టీజీ గెజిటెడ్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన గేటెడ్ కమ్యూనిటీలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, ఇతర వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పూర్తయిన మోడల్ ఫ్లాట్‌ను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ,

పోలేపల్లి రెవెన్యూ పరిధిలో మున్నేరు నది ఒడ్డున వున్న ఈ గృహ సముదాయంలో మొత్తం 8 బ్లాకులు, ఒక్కో బ్లాక్‌లో 9 అంతస్తులు, ప్రతి అంతస్తులో 8 ఫ్లాట్ల చొప్పున మొత్తం 576 ఫ్లాట్లు వున్నట్లు తెలిపారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో అవసరమైన మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి శేషు ప్రసాద్, డా. విజయ్ కుమార్ , ఖమ్మం జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు యర్రా రమేష్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి కోణార్ ఖమ్మం జిల్లా టీజీఓ అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వర రావు, మోదుగ వేలాద్రి, సూరంపల్లి రాంబాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు వినేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవసేవలు.. 24 గంటలూ వైద్యులు అందుబాటులో

ఇద్దరు గైనకాలజిస్టులు నిరంతర ప్రసూతి సేవలు..

సాధారణ, శస్త్రచికిత్స ప్రసవాలకు అవకాశం





కల్లూరు, నవంబర్ 19 : ప్రజా జ్యోతి కల్లూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు 24 గంటల పాటు ప్రసూతి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఎం.డి. కడారి రంజిత్ కుమార్ తెలిపారు. గైనకాలజిస్టులు డాక్టర్ నిహారిక, డాక్టర్ ప్రత్యూష నిరంతరం అందుబాటులో ఉంటూ సాధారణ ప్రసవాలతో పాటు అవసరమైన శస్త్రచికిత్స ప్రసవ సేవలు అందిస్తారని పేర్కొన్నారు. గురువారం ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో ఇద్దరు గైనకాలజిస్టుల సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రసవాలతో పాటు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు కూడా ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, మధుమేహం, రక్తహీనత తదితర వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విషప్రయోగం, పాముకాటు వంటి అత్యవసర కేసులకు కూడా వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అవసరమైన మందులు సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రికి రోజుకు సుమారు 200 నుంచి 400 మంది వరకు రోగులు వస్తున్నారని, ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకం పెరుగుతోందని తెలిపారు. త్వరలో ఎక్స్‌రే కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు, ఈసీజీ, గర్భస్థ శిశువు ఆరోగ్య పర్యవేక్షణకు ఉపయోగపడే ఎన్ఎస్‌టీ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మండలంలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలకు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంజిత్ కుమార్ కోరారు.

మధిర మండలంలో 5వ నూతన సొసైటీగా సిరిపురం గ్రామ సొసైటీ మంజూరు



సిరిపురం గ్రామ సొసైటీని మంజూరు చేయడం పట్ల హర్షం

మధిర ప్రజా జ్యోతి సిరిపురం గ్రామ రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ, మధిర మండలంలో ఐదవ నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)గా సిరిపురం గ్రామ సొసైటీని మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, మధిర శాసనసభ్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి సిరిపురం గ్రామ రైతుల తరపున, మధిర మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇన్ని సంవత్సరాలుగా సిరిపురం గ్రామ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన సొసైటీని మంజూరు చేయడం అభినందనీయమని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ అన్నారు.

ఈ సొసైటీ ద్వారా సిరిపురం రైతులకు కలిగే ప్రయోజనాలు:

- సకాలంలో పంట రుణాలు పొందే అవకాశం.
- ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి రావడం.
- పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర పొందే అవకాశం.

ఈ సొసైటీ ఏర్పాటుతో సిరిపురం రైతులకు వ్యవసాయ సేవలు మరింత చేరువవుతాయని, ఇకపై రైతులు రుణాలు, ఎరువులు, విత్తనాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పారుపల్లి విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశం లో సిరిపురం సర్పంచ్ దుంప పద్మావతి వెంకటేశ్వర్ల రెడ్డి, సర్పంచులు పరుచూరి హరినాథ్, భూక్యా నాగేశ్వరరావు, సిద్ధిపోగు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవి, లక్ష్మారెడ్డి, షేక్ జాకీర్ హుస్సేన్, రాంబాబు, నరసింహారావు, జానీ, రాము తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా 'తొలిముద్ద' బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంపై శిక్షణ.

జయశంకర్ భూపాలపల్లి

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు చేపట్టిన తొలిముద్ద బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలులో భాగంగా గురువారం భూపాలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు లో ఉప్మా మిక్స్, కిచిడీ మిక్స్ తయారీ మరియు వంట విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన టీఎస్ ఫుడ్స్ ప్రతినిధి ఎన్. బాబు అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ అందించారు. ఉప్మా మిక్స్, కిచిడీ మిక్స్‌లలో ఉండే పోషక విలువలు, చిన్నారుల ఎదుగుదలకు వాటి ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా ఈ మిక్స్‌లను సరైన పద్ధతిలో ఎలా వండాలి, పిల్లలకు ఎలా అందించాలనే అంశాలపై డెమాన్‌స్ట్రేషన్

నేటి నుండి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపుల ప్రారంభం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో దశల వారీగా నెల రోజుల పాటు క్యాంపుల నిర్వహణ

రేషన్ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులు, బీమా పొందే వ్యక్తి,నామినీ వివరాల నమోదు

ఇతర ప్రభుత్వ బీమా పథకాలు ఉన్నా ఇందిరమ్మ కుటుంబ బీమాకు అర్హత

క్యాంపుల నిర్వహణపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రతి గ్రామం,మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో దశలవారీగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, నెల రోజుల లోగా అన్ని గ్రామాలు, వార్డుల్లో క్యాంపుల నిర్వహణ పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయిలో,మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో శుక్రవారం నుంచి పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు.ప్రతి మండలంలోని అన్ని గ్రామాల్లో దశలవారీగా క్యాంపులు నిర్వహించి కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.ప్రస్తుతం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు మాత్రమే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలు తమ రేషన్ కార్డును తీసుకుని సమీపంలోని క్యాంపునకు రావాలని సూచించారు. రేషన్ కార్డు నంబర్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకుని, కుటుంబంలో ఎవరి పేరు మీద బీమా చేయాలి, నామినీలు ఎంతమందికి చెల్లించాల్సిన భీమా వివరాలను శాతాల వారిగా సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.ప్రజలకు ఇప్పటికే రైతు బీమా,చేనేత బీమా, బీడీ కార్మికుల బీమా, భవన నిర్మాణ రంగ కార్మికుల బీమా మొదలగు ఇతర ప్రభుత్వ బీమా పథకాలు అమలులో ఉన్నప్పటికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించే ముందు నమోదు చేసిన వివరాలన్నింటినీ లబ్ధిదారులకు మరోసారి పూర్తిగా చదివి వినిపిస్తామని,అంగీకారం తీసుకున్న తర్వాతే దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో అందించిన మొబైల్ నంబర్‌కు దరఖాస్తు ఐడీ, సంబంధిత సమాచారం ఎస్ఎంఎస్ రూపంలో అందుతుందని పేర్కొన్నారు.క్యాంపుల్లో భౌతికంగా దరఖాస్తులు సమర్పించడం,రసీదులు జారీ చేయడం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్యాంపు కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో రేషన్ కార్డు వివరాలు,ట్రాన్సాక్షన్ ఐడీ, బీమా పొందే వ్యక్తి పేరు,నామినీ పేరు నమోదు చేసి సంబంధిత దరఖాస్తుదారుడి సంతకం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవకాశం కల్పించలేదని కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాల నమోదుకు ఆన్‌లైన్‌లో అవకాశం అందుబాటులోకి వచ్చిన వెంటనే దరఖాస్తులను కూడా స్వీకరించి, అట్టి దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.ప్రజలు తమ రేషన్ కార్డులతో సమీపంలోని క్యాంపులకు హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన అంజయ్య నివాసం

300 మంది అయ్యప్ప స్వాములతో వైభవంగా మండల పడిపూజ పూజ.

స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో భక్తిపారవశ్యం.

ప్రత్యేక మండపంలో విశేష పూజలు

పాలేరు ఆర్.సీ నవంబర్ 19 ప్రజాజ్యోతి మండలంలోని జీళ్లచెరువు గ్రామానికి చెందిన పెండ్ర అంజయ్య స్వామి నూతన గృహ ప్రవేశం సందర్భంగా ఆయన నివాసంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మండల పూజ, పడిపూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. గురుస్వాముల ఆధ్వర్యంలో సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు పాల్గొనడంతో అంజయ్య నివాసం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం నుంచి రాత్రి వరకు సాగిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

నూతన గృహంలో ప్రత్యేక పూజలు

ఉదయం నూతన గృహ ప్రవేశ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ వేడుకలకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన గృహ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.

అరటి బెరడులతో ప్రత్యేక మండపం

అయ్యప్ప స్వామి మండల పూజను పురస్కరించుకొని అంజయ్య స్వామి నివాసంలో అరటి బెరడులతో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేశారు. వివిధ రకాల పూలతో మండపాన్ని సుందరంగా అలంకరించారు. మండపంలో అయ్యప్ప స్వామి, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి చిత్రపటాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా తీర్చిదిద్దిన పూజా ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

శరణుఘోషతో మారుమోగిన అంజయ్య నివాసం

రాత్రి గురుస్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం భక్తిపారవశ్యంతో సాగింది. సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు మాలధారణ నియమనిష్ఠలను పాటిస్తూ క్రమశిక్షణతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజా ప్రాంగణంలో స్వాములంతా ఏకస్వరంతో “స్వామియే శరణం అయ్యప్ప.. స్వామి అప్పా అయ్యప్ప.. శరణం అప్పా అయ్యప్ప.. హరిహరసుతనే శరణం అయ్యప్ప.. కలియుగ వరదనే శరణం అయ్యప్ప.. మణికంఠనే శరణం అయ్యప్ప.. పందళ రాజకుమారనే శరణం అయ్యప్ప.. ధర్మశాస్తావే శరణం అయ్యప్ప.. నిత్య బ్రహ్మచారియే శరణం అయ్యప్ప.. భక్తవత్సలనే శరణం అయ్యప్ప.. జ్యోతిస్వరూపనే శరణం అయ్యప్ప.. శబరిగిరీశనే శరణం అయ్యప్ప” అంటూ శరణుఘోష చేశారు. భక్తుల గొంతుల్లో ప్రతిధ్వనించిన అయ్యప్ప నామస్మరణతో అంజయ్య స్వామి నివాసం మారుమోగింది. ఒకవైపు గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మరోవైపు స్వాముల సమష్టి శరణుఘోషతో పూజా ప్రాంగణం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. అయ్యప్ప భజనలు, శరణు నామాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామస్తులు, మహిళలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అయ్యప్ప స్వాముల భక్తిశ్రద్ధలు, క్రమశిక్షణ, సమష్టి శరణుఘోష కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి.





అన్నదానంతో ముగిసిన వేడుకలు

ఉదయం నూతన గృహ ప్రవేశ వేడుకలతో ప్రారంభమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాత్రి పడిపూజతో మరింత వైభవాన్ని సంతరించుకున్నాయి. పూజలకు హాజరైన అయ్యప్ప స్వాములకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదం అందించారు. నూతన గృహ ప్రవేశ వేడుకతో పాటు అయ్యప్ప స్వామి మండల పూజ, పడిపూజను ఘనంగా నిర్వహించడంతో అంజయ్య స్వామి నివాసం భక్తులతో సందడిగా మారింది. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఆర్.సీ నవంబర్19 ప్రజా జ్యోతి భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు గురువారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుశ్రేణులతో కలిసి చిత్ర పటానికి పూల మాలలు అలంకరించి, ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ గరీబీ హటావో అనే నినాదంతో ఈ దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించారనీ, తన రాజకీయ చతురతతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపారని, కుటుంబ పరంగా రాజకీయపరంగా ఎన్ని ఒత్తిడిలు, ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో పని చేశారని, బ్యాంకుల్ని జాతీయకరణ చేసి పేదవారికి సైతం ధనికులుగా మారే విధంగా చేశారని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు మహిళల కోసం పాటుపడిన ధీరవనితగా ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, ప్రతి పేదవాడు ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుకుంటారని ఎందుకంటే ఇందిరమ్మ రాజ్యం అంటేనే బడుగు బలహీన వర్గాల రాజ్యం,ప్రతి ఒక్కరికి సంక్షేమం అందే రాజ్యం అందుకే అనేక పథకాలు ఇందిరమ్మ పేరు మీద పెట్టుకోవడం పరిపాటిగా మారిందని కొనియాడారు .అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం “ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా” పథకాన్ని నేడు అధికారికంగా ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులునాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

చింతపల్లిలో ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం..

అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో భిక్ష కార్యక్రమం..



ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి: ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో తోట చిన్న అప్పయ్య స్వగృహంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తోట చిన్న అప్పయ్య కుమారుడు బిక్యమయ్య స్వామి అయ్యప్ప దీక్ష చేపట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూల తోరణాలు, అరటి ఆకులతో మండపాన్ని అందంగా అలంకరించి, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కలశ స్థాపనతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట చిన్న అప్పయ్య, దీక్షాపరుడైన బిక్యమయ్య, కోడలు రమా దేవి, మనవడు లోకేష్, మనవరాలు వెన్నెల, తల్లి వీరమ్మతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇంటికి విచ్చేసిన అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.



మతిస్థిమితం లేని యువకుడు హాల్ చల్..!

పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్యదర్శి.



నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రజాజ్యోతి : మండలం లోని మంగాపురంతండా గ్రామంలో మానసిక అస్వస్థత తో ఓ యువకుడు హల్ చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు... సదరు వ్యక్తి పై పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన గుగులోత్ నాగేశ్వరరావు అనే యువకుడు గత కొంత కాలంగా మతిస్థిమితం లేక హల్ చల్ చేస్తున్నాడు. గ్రామంలో బట్టలు లేకుండా తిరుగుతూ, ఆరుపులు, కేకలు వేస్తూ మహిళలు, బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. చేతిలో రాళ్లు పట్టుకుని వెంటపడుతున్నారు. హల్చల్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. దీంతో గ్రామంలో మహిళలు, పిల్లలు ఇళ్ల ల నుంచి బయటకు రావటానికి భయపడుతున్నారు. గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వారు కూడ సదరు యువకుడు ను అదుపు చేయలేకపోతున్నారు. ఇక చేసేది లేక ప్రజల భద్రత దృష్ట్యా అతనికి తగిన వైద్య సహాయం అందించి, తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రతి ఇంటికీ ఇందిరమ్మ బీమా భరోసా: అధికారులను ఆదేశించిన కలెక్టర్ చిత్రా మిశ్రాలి

కరీంనగర్

కరీంనగర్ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాల సేకరణకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసింది. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పథకం అమలుకు చేపట్టాల్సిన చర్యలు, కుటుంబాల వివరాల సేకరణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాలు:

నేటి నుంచే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామంలో ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీ ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సభ్యులుగా ఉండే ఈ బృందాలు కుటుంబ యజమాని, నామినీ, కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.